# ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్స్ కంపెనీలో బాంబు పేలుడు

**- సంఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూర్ అశోక్ గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకోండుర్ మండలం కాటేపల్లి గ్రామ పరిధిలోని ప్రీమియర్ ఎక్స్లూజివ్ కంపెనీలో బాంబు పేలుడు దాటికి ఒక భవనం కుప్పకూలింది ఇట్టి సంఘటనలో పలువురికి గాయాలు ఇద్దరు కార్మికులు మృతి సంఘటన జరిగిన విషయం తెలుసుకొని హుటాహుటిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించి మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారికి మద్దతుగా రాయిగిరి- మోత్కూర్ ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# నెల రోజుల్లో ఆలేరు చెరువు గండి పనులను పూర్తి చేయాలి

**- కాంగ్రెస్ అంటేనే సంక్షేమమే: ఎమ్మెల్యే డా.మురళి నాయక్**

**- ఆలేరు గ్రామం చెరువు గండి పడ్డ పనులను ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** మంగళవారం నెల్లికుదూరు మండలం,ఆలేరు గ్రామం ఎఫ్ డి ఆర్ నిధులతో మంజూరైన సుమారు 49,50000 రూపాయల వ్యయంతో చెరువు గండి పడ్డ పనులను ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. చెరువు గండి పూర్చడంతో పాటు చెరువు పై ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి , తోము క్లీనింగ్ పనులు కూడా చేయాలని ఆయన అధికారులను సూచించారు.నెల రోజుల్లో ఆలేరు చెరువు గండి పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ అంటేనే సంక్షేమమే ఎమ్మెల్యే డా.మురళి నాయక్ అన్నారు. జిల్లా నాయ కులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, అధికారులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పదో తరగతి ఫలితాలను వెబ్సైట్లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివ రంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# ఎక్స్ప్లోజివ్ కంపెనీలో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మోటకొండూరులోని ప్రీమియర్ ఎక్స్ ఎ÷-లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. మరో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు.. ఘటనా స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఇద్దరి మృతదేహాలు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జేసీబీ సహాయంతో శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చేపట్టారు. కార్మికుల మృతితో గ్రామస్తులు కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హైదరాబాద్లలో హెరిటేజ్ వాక్లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

- **సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు**
- **పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం**
- **కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్29:** పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. 'ఎన్డీఎస్ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్డీఎస్ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిన కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్డీఎస్ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్డీఎస్ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

# దేశానికి రోల్ మోడల్గా భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)

అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్నగర్లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఎ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# ఆపరేషన్ కగార్ని నిలిపివేయాలి

- **ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు: మంత్రి సీతక్క వెల్లడి**



**తొలి అక్షరం/వరంగల్,ఏప్రిల్29:** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. ఈరోజు ఒక్కరోజే వెంకటా పురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

## గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న అమ్మాయిలు, చిన్న వయసులోనే ఇలా మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సంతోష్తో ఫోన్లో మాట్లాడిన మంత్రి, మృతుల కుటుంబాలకు అండగా ఉండాలని వారికి సూ చించారు. ఇదే ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న మరో విద్యార్థినికి అవసరమైన వైద్య సాయం అందించాలని కలెక్టర్ను, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతి ప్రకటించారు. మరణించిన విద్యార్థినుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

# బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవు: జిల్లా సంక్షేమాధికారి ధనమ్మ





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** అక్షయ తృతీయ పురస్కరించుకొని బాల్య వివాహాలు జరగటానికి అవకాశం ఉండటం తో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పై కురవి వీరభద్ర స్వామి దేవాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ( డి డబ్ల్యు ఓ) దనమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను, వివరించారు. కురవి దేవాలయ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అధికారులు, పురోహితులు, గుడి సిబ్బంది అందరూ కలసి కట్టుగా పనిచేయాలని, అలాగే బాల్య వివాహాలు జరిపించే వారి వివరాలను చైల్డ్ హెల్ప్ లైన్ ,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని , బాల్య వివాహాలు జరిపించే వారిపై చట్టరీత్య చర్య తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమ అనంతరం మండల రెవిన్యూ అధికారి శ్వేత ద్వారా బాల్య వివాహం పై పోస్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డోర్నకల్ ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మి,ఐసీడీఎస్ సూపర్వైజర్ రమణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( డి సి పి యు), బాలల సంరక్షణ అధికారులు నరేష్, వీరన్న, రమేష్ ,చైల్డ్ హెల్ప్ లైన్ ( సిహెచ్ఎల్) కో ఆర్డినేటర్ వెంకటేష్, అనిల్, కల్యాణి , దేవాలయ సిబ్బంది రవికుమార్, విజయ మరియు పూజారులు శ్రీనివాస్, మరియు అంగన్‌వాడీ టీచర్లు ( ఏ డబ్ల్యూ టి ఎస్), దేవాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# అలంకానిపేటలో ఇప్పటి వరకు ఇంకా ఓపెన్ కానీ ఐకెపి సెంటర్

- నెక్కొండ మండల బిజెపి కిషన్ , మోర్చా అధ్యక్షులు నీలం ఏలేందర్





**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామానికి చెందిన నెక్కొండ మండల బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు నీలం ఎలెందర్ మాట్లాడుతూ యాసంగి వడ్లు పండించిన రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి చెబుతూ ఇబ్బంది పడుతున్న రైతన్నలు ఎన్నికల సమయంలో సన్నధాన్యానికి 500 రూపాయలు బోనసిస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐకెపి సెంటర్లో అమ్మినవారికి మాత్రమే అని మాయమాటలు చెబుతున్నారు. అందరూ రైతులు సెంటర్లో ధాన్యం పోద్దామన్న స్థలం దొరకక ఇబ్బంది పడుతున్నారు.దానికి తోడు ఈ అకాల వర్షం మబ్బులు, ఉరుములు, మెరుపుల కారణంగా రైతులు వాళ్లు పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవడం జరుగుతుంది. మార్కెట్లో అమ్మిన రైతులకు సన్నధాన్యానికి కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని రైతుల పక్షాన బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది. నీలం ఏలేందర్ నెక్కొండ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు.

# భళా పెద్ది... అంటూ మెచ్చుకున్న గులాబి అధినేత కెసిఆర్

- రజతోత్సవ సభ ఏర్పాట్లపై పెద్దిని అభినందించిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు

**తొలి అక్షరం/నర్సంపేట ఏప్రిల్ 29:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్ రజతోత్సవసభ ఏర్పాట్లను విజయవంతంగా నిర్వర్తించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ అధినేత కేసిఆర్ మార్గ నిర్దేశనంలో సభాస్థలి పరిశీలన, రైతుల సమ్మతి కై చర్చలు,సభకు ఉన్న అడ్డంకుల తొలగింపు,సభ ఏర్పాట్లు విషయం లో జిల్లా నాయకత్వం తో కలిసి సమీక్షలు,సమావేశాలుచేసి సభ విజయవంతంలో కీలకపాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డి.సభ జరిగే రోజున పోలీసులు చేతులెత్తే యడంతో స్వయంగా తానే వెళ్లి ట్రాఫిక్ నియంత్రణ, జనాన్ని తరలించడం అన్ని తానై చూసుకున్నాడు.గులాబీ బాస్ కెసిఆర్ అప్పచెప్పిన బాధ్యతలు విజయవంతంగా నిర్వహించడంలో తనకు తానే సాటి అని మరోమారు నిరూపించుకున్నారు.అదినేత మనసు గెలుచుకున్నారు.సభకు వచ్చిన వారంతా ఏర్పాట్లు భేష్ అంటూ కితాబిచ్చారు. ఎప్పటికప్పుడు కేసీఆర్ ఆదేశాలను పాటిస్తూ పరిస్థితులకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేసి గులాబీ గర్జనను విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు పెద్ది సుదర్శన్ రెడ్డి.సభ ఇంతటి సక్సెస్ అవ్వడంతో పెద్ది సుదర్శన్ రెడ్డి ని కేసీఆర్ మెచ్చుకున్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావులు పెద్ది పనితీరుకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు అంతేకాకుండా ఉద్యమం నుండి టిఆర్ఎస్ పార్టీ వెంట ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి అధినేత ఏ బాధ్యత అప్పజెప్పినా విజయవంతంగా నిర్వహించడంలో దిట్టగా పేరుంది.మరో మారు కార్యదీక్షతో పనిచేసి పార్టీలో ప్రజల్లో గొప్ప పేరును తెచ్చుకున్నారు.బీఆర్ఎస్ అధినేత కే సి ఆర్ మార్గనిర్దేశంలో అద్భుతంగా సభను విజయవంతం చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డికి రాష్ట్ర ప్రజల పక్షాన,బీ ఆర్ ఎస్ నాయకత్వం పక్షాన,బీఆర్ఎస్ కార్యకర్తల పక్షాన ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.



# రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గాంధీపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గౌరవ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీ గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, డైరెక్టర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదిపరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్ నాగరాజు






**తొలి అక్షరం/నరసింహులపేట ఏప్రిల్ 29:** పెద్దనాగారం స్టేజి మరియు వంటడుపుల స్టేజి నందుగల పిపిసి సెంటర్లను తనిఖీ చేసిన తాసిల్దార్ సిహెచ్ నాగరాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధిత ఐకెపి సిసి సొసైటీ సంబంధించిన ఇన్చార్జిలు పాల్గొన్నారు.. రైతులకు మరియు హమాలీలకు మరియు ఇన్చార్జి లకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది, కొనుగోలు కేంద్రాలలో సెంటర్లో వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్ కూడా అందుబాటులో ఉన్నాయని తాసిల్దార్ తెతెలిపారు రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత ,పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుందని తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన వారం పది రోజుల అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని రైతులకు సూచించారు.

# కలెక్టర్ కు నేషనల్ కజ్యూమర్ రైట్స్ అథారిటీ రిప్రెసెంటేషన్

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి(మహేందర్), ఏప్రిల్29:** నేషనల్ కన్స్యూమర్ రైట్స్ హన్మకొండ,వరంగల్ కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి మొదట ప్రావీణ్య కలెక్టర్ ని కలిసి ఆర్గనైజేషన్ తరపున రిప్రజెంటేషన్ అథారిటీ లెటర్ ఇవ్వడం జరిగింది.వారు ఆ లెటర్ ను అటాచ్డ్ చేసి డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కి పంపించడం జరిగింది.మేము కూడా సివిల్ సప్లై ఆఫీసర్ కొమురయ్య ని కలిసి స వివరంగా వారి రిప్రెజెంటేషన్ లీడ్ గురించి తెలపడం జరిగింది.అందుకు సివిల్ సప్లై ఆఫీసర్ సంతోషించి ఒక కాపీని తీసుకున్నారు.వాళ్ళ సూపరిండెంట్ తో మాట్లాడి ప్రభుత్వం తరపున ఎటువంటి సమాచారం ఉన్న మీకు తెలియజేయ గలమని అందులో మీకు సంబంధించిన మెంబర్స్ వివరాలు రాసుకొని మీరు ఇచ్చిన ట్రస్ట్ డీడ్ కాపీ,సంస్థల నుంచి ఇచ్చిన లెటర్ ఆఫీసులో తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గారే పెల్లి ప్రభాకర్,మెరుగు రాధాకృష్ణ ,దుబ్బ నారాయణ,చిట్టి మిల్ల విజయ్ కుమార్,బుర్రి ప్రభు,సిహెచ్ మౌనిక,రేపల్లి స్వర్ణజ పాల్గొన్నారు.





# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల అనిత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జెల్లి లావణ్య కీ. శే. నర్సింహా కూతురు వివాహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఆర్థిక సహాయం అందజేశారు.

# ఆత్మకూరు(ఎం)మండల ప్రజలకు మండల పోలీసు వారి విజ్ఞప్తి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున ఎస్సై ఎన్ కృష్ణయ్య పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఈ మధ్య కాలంలో ఆలేరు మొటకొండూరు ఏరియాలో ఒకటేసారి వరుస ఇండ్లలో దొంగతనాలు అయినాయి. ఇంకా హయత్ నగర్ ఏరియా గొర్ల దొంగతనం జరిగింది. కావున మీరందరూ జాగ్రత్తగా ఉండి కొత్త వాళ్ళు వచ్చినపుడు పోలీసు వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వండి. పోలీసు వారితో పాటు ఉండి ఏటువంటి దొంగతనలు జరుగకుండా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకోసం పోలీసు వారికి సహక రించాల్సింగా ఆత్మకూరు ఎస్సై ఎన్ కృష్ణయ్య మరియు పోలీసు సిబ్బంది విడుదల చేసిన ఒక్క ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో పెలుడు





**తొలి అక్షరం/యాదాద్రి భువన గిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటా కోండుర్ మండలం కాటేపల్లి గ్రామ పరిధిలోని గోదావరి ప్రీమి యర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో పెలుడు సంభవించింది. కంపెనీలో పని చేస్తున్న 30 మంది సిబ్బందిలో 10 మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. గాయాలైన క్షతగాత్రులను భువనగిరిలోని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.పెలుడు దాటికి అందులో ఉన్న సామాగ్రి 100మీటర్ల దూరంలో ఎగిరిపడిది.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దుర్గమ్మ పండుగకు హాజరైన డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**తొలిఅక్షరం/నర్సంపేట ఏప్రిల్ 29:** నర్సంపేట రూరల్ మండలం నాయకులు భట్టు మదన్ ఆహ్వానం మేరకు నర్సంపేట రూరల్ మండలంలోని బోజ్యానాయక్ తండాలో జరిగిన దుర్గమ్మ పండుగకు హాజరైన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి కి తండా వాస్తవ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి,యువ మోర్చ జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము,బూత్ అధ్యక్షులు వీరన్న,సన్నిహితులు,మిత్రులు, ఆత్మీయులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకి శంకుస్థాపన చేసిన ప్రజల మనిషి రాజన్న



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 17వ వార్డు బచ్చన్ స్కూల్ నుండి కూరగాయల మార్కెట్ వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,షాదిఖాన చైర్మన్ ఎండీ కరీం, పబ్బు శ్రీకాంత్ గౌడ్, చింతల సాయిలు, పస్తం గంగా రాములు,ఎండీ ఏజాస్, చిలువేరు మంగయ్య, వీరమల్ల సత్తయ్య, వద్దేగోని నరసింహ, గంటల బుచ్చి రెడ్డి, పస్తం నరసింహ, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## బండిమల్లయ్య కుటుంబానికి అండగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన బండి మల్లయ్య గొర్రెలు 40 పిడుగుపాటుకు గురై మృతిచెందాగా మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ,కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశంలు రేణికుంట గ్రామానికి వెళ్లి బండి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎల్లపుడు ఎక్కడ ఎవ్వరికీ ఆపద వచ్చిన అండగా ఉంటుందన్నారు. వృత్తితో పాటు విద్యలో కూడా కురుమ కులస్థులు ముందు ఉండాలన్నరు.

## మూగజీవాల దాహార్తిని తీర్చే నీటి తొట్టిలు నిరుపయోగం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లోని గ్రామాల్లో గతంలో నిర్మాణం చేసిన నీటితొట్టిలు నీరు లేకపోవడంతో గ్రామాల్లోని మూగజీవాలు ఎండకాలం దృష్ట్యా దాహార్తిని తీర్చుకోవడానికి నీటికోసం వెంపర్లాడుతున్నాయి. ఈ నీటితొట్టిలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధీత అధికారులు స్పందించి గ్రామాల్లోని నీటితొట్టిలలో నీటిని నింపి పశువులు, గొర్రెల మేకల దాహార్తి తీర్చాలని,నీటితొట్టిలు లేని గ్రామాల్లో ఈ ఎండకాలం దృష్ట్యా నూతనంగా నీటితొట్టిలు నిర్మించాలని ఆయాగ్రామాలలోని మూగజీవాల యాజమానులు మరియు ఆయాగ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామానికి చెందిన జిట్టా అయిలయ్య మరియు గీతలకు చెందిన సుమారు 50 గొర్రెలను కుక్కలు గాయపరచగా అవి మరణించాయి. ఈ విషయం తెలుసుకొని మంగళవారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో 50వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం , వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా క్యామ మల్లేశం సొంతగా 10 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పాకిస్థాన్ చేతిలో బలియైపోయిన హిందువులకు సంఘీభావంగా మాసాయిపేటలో క్యాండిల్ ర్యాలీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలోనా పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో బలి అయినా హిందువులకు సంఘీభావం తెలుపుతూ క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మాజీ మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాశ్మీర్ పాహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేస్తూ 27 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను మన దేశంలో ఉంటూ మన తిండి తింటూ ఉగ్రవాద దేశాలను కొంతమంది రాజకీయ నాయకులు ప్రేమిస్తున్నాను అంటూ భారతదేశంలో ఉంటూ పాకిస్తాన్ జిందాబాద్ అనే వాళ్లను వారికి ఉరిశిక్ష వేయాలి లేకుంటే భారతదేశ నుంచి తరిమికొట్టాలని భారత ప్రభుత్వానికి యావత్ హిందూ సమాజం కోరుకుంటున్నారు అని చెప్పడం జరిగింది. నేరెళ్ల సంతోష్, కోల విక్రమ్, శేఖర్, బాబురావు, రాజేష్ మరియు బిజెపి నాయకులు, బజరంగ్దళ్ ,ఏబీవీపీ, విశ్వహిందూ పరిషత్ ,ఇతర పార్టీలు, తదితరులు పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సవిధాన్ అభినయ్ కార్యక్రమంలో బాగంగా పాదయాత్ర




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సవిధాన్ అభినయ్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ పిలుపుమేరకు పల్లెర్ల గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మంగళవారం రోజున పల్లెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజామాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మాజీవార్డ్ మెంబర్ పెద్దగాని వెంకన్న, పాల సంఘం చైర్మన్ వస్తుపుల అంజయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, పల్లెర్ల గ్రామం సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్, ఏలూరి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేడి చంద్రయ్య, గర్షకోట మచ్చగిరి, మాజీ వార్డ్ మెంబర్ మంటి పెల్లి మచ్చగిరి, వస్పరి కిరణ్, మద్దికుంట వీరబాబు, కన్నెబోయిన మల్లయ్య, ఏనుగు సత్తిరెడ్డి, రాపోలు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి ఘనంగా సన్మానించిన రెడ్ క్రాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ పరిధిలోని ఫహాడినగర్ కి చెందిన ఇఫ్ఫాత్ కౌసర్ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 440 కి గాను 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్ శేక్ హమీద్ పాష ఆధ్వర్యంలో సంజీవనీ పెయిన్ రిలీఫ్ సెంటర్ సౌజన్యంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శేక్ హమీద్ పాష మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఇఫత్ కౌసర్ కి అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించాలని అలాగే దేశం మరియు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. అదేవిధంగా సమాజ సేవలో ముందుండి సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు కోరారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని చదువు లేనిదే అభివృద్ధి కష్టమని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ కమిటీ డైరెక్టర్ ఎండీ సుజావుద్దీన్,సంజీవని పెయిన్ రిలీఫ్ సెంటర్ యజమాని ఎండీ సమీ అహ్మద్,ఎండీ శాదేం అహ్మద్,శ్రీనివాస్ చారి, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ద్వారా మంజూరైన పథకాలను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం స్వచ్ఛత సంరక్షణ పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించడం శ్రేష్ఠ భారత్ మిషన్ ద్వారా గ్రామీణ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలలో, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో వారి సౌకర్యార్థం స్త్రీ, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు,రహిత గ్రామాలుగా వ్యర్థాల నిర్వహణ క్రమబద్ధీకరణ అంశాలు, సెగ్రిగేషన్చేయాలన్నారు,గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడం,డంపింగ్ యార్డ్ నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్లు కమ్యూనిటీ మరుగుదొడ్లు, నిర్మించాలని, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు,జిల్లాకు కేటాయించిన స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని సూచించారు,డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఏ ఓ విజయనిర్మల, డిఇఓ రవీందర్ రెడ్డి, డిపిఓ హరిప్రసాద్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి, డి డి గ్రౌండ్ వాటర్ సురేష్, స్వచ్ఛభారత్ ఎస్బిఎంలు శ్రీమాన్, రవికుమార్, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గంగారపు పరుశరాములు మరియు మామిడి యాదగిరిల మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

- మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహకారం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆత్మకూరు పాత గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గంగారపు పరుశరాములు మరియు మామిడి యాదగిరి అనారోగ్యంతో మంగళవారం నాడు తెల్లవారుజామున మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ , తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, మృతుల పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతుల కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హారదీప్ రెడ్డి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ తరపున మృతుల కుటుంబానికి 5000 రూ చొప్పున ఇరుకుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ , నాతి రాజు గౌడ్, ఎండి అజీముద్దీన్, కొండపల్లి అబ్బ సాయిలు, గట్టు శంకర్, గట్టు ఇస్తారి, బండ చంద్రయ్య, ఎలగందుల విజయ్, కదిరే నవీన్, ఎండి హైమద్, పంజాల రాజు, నాతి వినయ్, లోడి ప్రదీప్, కొంగరి పరుశరాములు, తదిపరులు పాల్గొన్నారు.

## మోత్కూర్‌లో ఎల్ఐసీ-సాటిలైట్ బ్రాంచ్ సర్వసభ్య సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని భారతీయ జీవిత భీమా సంస్థలో,ఎల్ఐసీ–శాటిలైట్ బ్రాంచ్ సర్వసభ్య సమావేశం మంగళవారం రోజున జరిగింది. ఎల్ఐసీ శాటిలైట్ బ్రాంచ్ నూతన కార్యవర్గ ఎన్నికకు జరిగినటువంటి సమావేశానికి సభాధ్యక్షులు అనంతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా సౌత్ సెంట్రల్ జోన్ కోశాధికారి బుడిగ వెంకటయ్య ముదిరాజ్, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు పోతుల రామస్వామి, ప్రధాన కార్యదర్శి దొంతినేని సునీల్ కుమార్, సౌత్ సెంట్రల్ జోన్ ఈసీ నెంబర్ అన్నం వీరారెడ్డి, భువనగిరి బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకన్న, డివిజన్ నాయకులు ఈదునూరి మల్లేష్, అబ్బగాని వెంకట్, మహిళా ఎంపవర్మెంట్ కో కన్వీనర్ బొక్క రాంబాయి, పెంట చంద్రమౌళి, పరశురాములు, తండా వెంకటయ్య, మోత్కూర్ ప్రధాన కార్యదర్శి ఫకీర్ శ్రీశైలం రెడ్డి, కోశాధికారి గుర్రం లక్ష్మీనారాయణ, మరియు భువనగిరి మోత్కూర్ నాయకులు హాజరైనారు. మోత్కూర్ ఎల్ఐసీ–శాటిలైట్ బ్రాంచ్ నూతన అధ్యక్షునిగా ముసుకు భిక్షంరెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా సుంకరి పరశురాములు, కోశాధికారిగా బుర్ర యాదగిరి గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ సభను గ్రాండ్ సక్సెస్ చేసిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదములు

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:**బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించిన 25వ రజతోత్సవాల సభను భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ నుండి, మరియు తాజ్పూర్ నుండి పెద్ద ఎత్తున సభకు హాజరై విజయవంతం చేసినందుకు భువనగిరి నియోజకవర్గ ప్రజలకు తాజ్ పూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. కెసిఆర్ ఇచ్చిన స్ఫూర్తితో భువనగిరి నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు, రైతులకు, కార్మికులకు, కర్షకులకు, నిరుద్యోగులకు విద్యార్థులకు యువతకు,అండగా నిలబడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో విజయం సాధించాలని కోరారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ క్రియాశీల కార్యకర్తల సమావేశం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:**యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.ఎంపీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, రాబోయే ఎన్నికల్లో నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చి అవకాశం కల్పించాలన్నారు. కింది స్థాయిలో కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించడం నాయకుల బాధ్యత అని స్పష్టం చేశారు. వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.బీఆర్ఎస్ గత పది సంవత్సరాలు అబద్ధాలు చెప్పి అధికారం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎన్నో అద్భుతమైన పథకాలు అమలైనాయని గుర్తు చేశారు. ముఖ్యంగా సన్న బియ్యం పథకం అద్భుతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, రాజీవ్ వికాసం వంటి అద్భుతమైన పథకాలు రాబోతున్నాయని. ఇటువంటి ప్రభుత్వ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో ప్రజాపయోగ పథకాలు త్వరలో రాబోతున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో నుంచే పార్టీలో ఎలాంటి లోపాలు లేకుండా నాయకులు, కార్యకర్తలు పరిశీలిస్తూ, బ్లాక్ స్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాలను నాయకులు, కార్యకర్తలు కలసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు

# వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు

● స్థానిక ఎస్సై సురేష్



తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 29: వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో మండల ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు.విద్యార్థులు వేసవిలో చల్లదనం కోసం గ్రామాలలోని చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎటువంటి రక్షణ సదుపాయాలు లేని చోట్ల ఈతకు వెళ్లనియరాదని స్పష్టం చేశారు. స్నేహితుల ప్రోద్బలంతో అజాగ్రత్త చర్యలకు పాల్పడి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు.అలాగే, వేసవి సెలవుల్లో ప్రజలు తమ సొంత ఊర్లకు, వివిధ ప్రదేశాలకు విహారయాత్రలకు వెళ్తున్న సందర్భంలో ఇంటి భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు:ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును లాకర్లో భద్రపరచాలి లేదా తమ వెంట తీసుకెళ్లాలి.ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.ఇంటి లోపల మరియు బయట లైట్లు వెలిగించి ఉంచాలి.ఇంటి బయట తాళం వేసే ప్రసక్తి లేకుండా లోపల నుండి గొల్లెం వేసుకోవాలి.ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని మొబైల్ ద్వారా పర్యవేక్షించవచ్చు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100 కి లేదా దగ్గర పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలి.ఇంటి పరిధి పోలీస్ స్టేషన్ మరియు ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలి.మరియు, మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వడం చట్టపరంగా నిషిద్ధమని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ స్పష్టం చేశారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, మత్తు పదార్థాల వినియోగం మరియు బెట్టింగ్ లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీసులు యుద్ధ ప్రాతిపదికన రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నారని, ప్రజలు కూడా తమ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు. మండల ప్రజలు దరూ వేసవి సెలవులు సురక్షితంగా గడిపేందుకు ఈ సూచనలు పాటించగలరని విజ్ఞప్తి చేశారు.

# భూ భారతి చట్టం - రైతుల చుట్టం

● ధరణి దండగ – భూ భారతి పండగ: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు భూ భారతీ చట్టంపైన అవగాహన సదస్సు కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూ భారతి చట్టం – రైతుల చుట్టం అని అన్నారు. ఎమ్మెల్యే మండలంలో కల్యాణ లక్ష్మీ ద్వారా మంజూరైన 32 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూర్కైన 87 చెక్కులను పంపిణీ చేశారు. రామన్నపేట బస్టాండ్ ఆవరణలో నూతనంగా కోనుగోలు చేసిన ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంత్ రావు,అడిషనల్ కలెక్టర్,చౌటుప్పల్ ఆర్డీవో, రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి,పూస బాలకృష్ణ,జినుకల ప్రభాకర్,బత్తుల కృష్ణ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి వైబ్ సైట్ ప్రైవేట్ వ్యకి చేతుల్లో ఉండేది.ప్రజల భూములకు రక్షణ కవచం లాగా ఉండాలనే భూ భారతి చట్టం తీసుకవచ్చిందికాంగ్రెస్ ప్రభుత్వం.గత ప్రభుత్వం గ్రామలాల్లో వీఆర్వో వ్యవస్థ రద్దు చేశారు. అది చాలా పెద్ద పొరపాటు.ఆధార్ కార్డు లాగే ఇకపై మన భూమికి భూదాన్ కార్డ్ ఉంటుంది. ఎక్కడ కూడ రైతులకు, మరీ ముఖ్యంగా పేద వారికి అన్యాయం జరగవద్దు అనేదే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇంత మంచి చట్టం తెచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.

# ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత జయంతి వేడుకలు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని, ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీళ్ల కోసం ఫ్లోరైడ్ సమస్య, వ్యభిచార నిర్మూలన కోసం ,సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు 17 ముక్కలుచేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్ధం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ పార్టీల నాయకులు మరియు తంగల్లపల్లి రవికుమార్,బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, ర్యాకాల రమేష్ యాదవ్, బాలన్న, కైరంకొండ వెంకటేష్ , బీసుకుంట్ల సత్యనారాయణ, సబర్కర్ వెంకన్న, కూర శివ,పర్వతి దశరథ యాదవ్, రంజిత్ యాదవ్, ముత్తు , మధుకర్ యాదవ్, పుట్ట శివ యాదవ్, భాగ్యరాజు యాదవ్, పాల్గొన్నారు.




# కెసిఆర్ సభ విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు ధన్యవాదాలు

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో విలేకరులతో నకిరేకల్ తాజామాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడారు. వారు కేసీఆర్ సభ గ్రాండ్ సక్సెస్.తీవ్ర అసహనంలో రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ పై ప్రజల అభిమానాన్ని ఆపలేకపోయారు. ఊహించిన దాని కన్నా లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేశారు. లక్షల్లో వచ్చిన జనాలను చూసి నివ్వెరపోయి సిగ్గు లేకుండా విష ప్రచారం చేస్తున్న రేవంత్,కాంగ్రెస్ మంత్రులు.ఈ నెల 27న జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్.అరాచక కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు, గులాబీ సైనికులు తిరగబడే రోజు ముందుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు. రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టింది.అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు. సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారు.బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసింది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారు.ఇది ఆరంభం మాత్రమే, ప్రజలను నమ్మించి నయవంచన చేసిన మీ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనది. తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత గులాబీ జెండాకు, బిఆర్ఎస్ పార్టీ అధినాయకులు కెసిఆర్ కి, కేసీఆర్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. రజతోత్సవ వేడుకల సభ విజయవంతంతో కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు నమ్మినట్లు మరో మారు స్పష్టమైన సంకేతాలు వెళ్ళాయని,తెలంగాణ ప్రజల బాధలను, కష్టాలను తన వాణి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తే కెసిఆర్ కి స్పష్టత లేదు అని సీఎం, మంత్రులు అనడం హాస్యాస్పదం.సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మరొక్కసారి ధన్యవాదాలు. 2014 కి ముందు పరిస్థితులు మళ్లీ వచ్చాయి. ప్రజా సమస్యలపై సమీక్షలు నిర్వహించకుండా చేతులు దులుపుకుంటాము, ఇలాగే పాలను కొనసాగిస్తామంటే మాత్రం బాధ్యతాగల ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీల దయాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్,బీసీ సెల్ అధ్యక్షులు కోనూరు ముత్తన్న గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ యాదవ్, రామన్నపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్ , పార్టీ వివిధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

● నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

● నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 29: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్ను నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇదునూరి సాయికృష్ణ, ప్రభాకర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ల మల్లారెడ్డి, వి వో అధ్యక్షురాలు రాళ్ల బండి వాణి,కార్యదర్శి సింగిరెడ్డి కోమల, వ్యవసాయ శాఖ అధికారి ఏ ఈ ఓ,నవీన్, మండల సమైక్య సిసి శారద, ఏ సి బోనగిరి రాధిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్ర కట్టమల్లు, తమిశెట్టి సాంబయ్య,మంకాల మధుకర్, అనుముల సోమిరెడ్డి,దాసరి సంపత్, మామిళ్ల మల్లారెడ్డి, పోకల ముత్తయ్య, సంగని మధుకర్,బాకీ మహేష్ సంగని, ప్రకాష్ మంచాల యోగేశ్వర్ మాంకాల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మే డే గోడపత్రిక విడుదల

తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 29: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మేడే వాల్ పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ హాజరై మాట్లాడుతూ 8 గంటల పని విధానం కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారులకు కార్మికులకు మధ్య జరిగిన పోరాటంలో లాటి దెబ్బలతో తుపాకి తూటాలకు రక్తం చిందించి ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నారు ఈ 8 గంటల పని విధానాన్ని. ఆ కష్టజీవుల,శ్రమజీవుల, కార్మికుల, నెత్తుటి మడుగులోంచి పుట్టిందే ఈ ఎర్రజెండా. కార్మికులు సాధించిన ఈ విజయాన్ని కార్మిక దినోత్సవం గా మే ఒకటవ తేదీన మే డే గా ప్రకటించడం జరిగింది. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మికులంతా ఏకమై కలిసికట్టుగా సాధించుకున్న ఈ విజయాన్ని కార్మికులంతా 139 వ మేడే ను ఒక పండగల జరుపుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా మే 20వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు యాదయ్య రాజు, జంగయ్య అంజమ్మ శంకరయ్య కుమారు శివ చెన్నకేశవులు కమలమ్మ మమత వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు కార్మికులు పాల్గొన్నారు.




# భువనగిరి పట్టణంలో మట్టి పాత్రలను కోనుగులు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కుమ్మరి వాడాలో తాడూరి కృష్ణ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మట్టితో చేసిన వంట పాత్రలను స్వయంగా కారు దిగి కోనుగులు చేశారు.కుమ్మరి కులస్తుల యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు. మట్టి పాత్రలో ఏ వంట చేసిన అద్భుతంగా ఉంటుందని,మట్టితో చేసిన పాత్రల్లో వంట వండుకోవడం ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని పేర్కొన్నారు. కుమ్మరి కులస్తులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం: ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల దీప్తి హెూటల్ లో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ క్రియశీల సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమేల్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి బాట

● భూ భారతి చట్టం( 1/2025 )

భూ భారతి అవగాహన సదస్సు



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 29: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట నియోజకవర్గ పరిధిలో 30.04.2025 ఉదయం 09.00 గంటలకు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలోని " నెక్కొండ రైతు వేదిక " నందు " భూ భారతి అవగాహన సదస్సు" ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి , జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారద ఇతర అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు కావున నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, నెక్కొండ లోని రైతులు,మహిళలు అందరూ తప్పనిసరిగా పాల్గొని, ఈ "" భూ భారతి అవగాహన సదస్సు""ను విజయవంతం చేయగలరని కోరుచూ, మిమ్ములను సాదరంగా ఆహ్వానిస్తున్నా ము. పెండ్యాల హరిప్రసాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , నెక్కొండ.

# టిజెయు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ నాగరాజు జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలానికి చెందిన క్యూ న్యూస్ రిపోర్టర్, తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు జన్మదిన సందర్భంగా జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి, మెమంటో అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు లావణ్య, ఉర్దూ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావద్దీన్ జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం

**● ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు మంగళవారం, దంతాలపల్లి మండల కేంద్రం శ్రీ సాయి బాలాజీ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూ నూతన భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని, రైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణామాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, మరిపెడకు వంద పడకల ఆస్పత్రి, డోర్నకల్ నియోజకవర్గంలో కోటి 50 లక్షలతో ఆస్పత్రులు,అంతర్గత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వడ్డీ లేని రుణాల కింద కేవలం దంతాలపల్లి





అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు, రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ద్వారా వారి దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు,నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని,గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందన్నారు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని,ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మాట్లాడుతూ గత ధరణి పోర్టల్, నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు,మొదటి దశలో మహబూబాబాద్ జిల్లాలో దంతాలపల్లి మండలం భూభారతి చట్టం అమలు పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక అయినందున ఆదిశగా చర్యలు తీసుకుంటా మన్నారు,ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహ మూర్తి, డిపిఓ విజయనిర్మల, స్థానిక తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి,ఎంపిడిఓ వివేక్ రామ్, ఏఎంసి చైర్మెన్ బట్టు నాయక్, పిఏసిఎస్సీ చైర్మెన్‌రామ్మోహన్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి

**- రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి సైదులు ఏప్రిల్29:** రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి చట్టం అని రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి అన్నారు.మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ మండలంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి హాజరై మాట్లాడుతూ...దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా, వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని చల్లా నరసింహారెడ్డి అన్నారు.గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి



ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు.కొత్త చట్టంలో భూముల రికార్డుల బాధ్యత, భద్రత రెవెన్యూ శాఖ తీసుకుంతుందన్నారు.అలాగే రైతుల భూముల హక్కులను పరిరక్షిస్తుందని తెలిపారు.ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే భూమి ఉన్న ప్రతి రైతుకి భూధార్ కార్డును ప్రభుత్వ




ఇవ్వనుందని, దీని ద్వారా ఏ సర్వే నెంబర్‌లో ఎంత భూమి ఉందో రైతుకు తెలుస్తుంది అన్నారు.ధరణి రాకముందు భూములన్నింటినీ వీఆర్వో వ్యవస్థ నిర్వహించేదని, ధరణి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థను ప్రభుత్వం తీసివేసిందని, ఇప్పుడు ప్రభుత్వం తిరిగి దానిని పునరుద్ధరించనుందన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, భూ భారతిలో కిందిస్థాయిలో ఎమ్మార్వో తప్పు చేస్తే సవరించే అవకాశం ఆర్డిఓకు ఉందని తెలిపారు.భూముల సర్వే కోసం లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి నియమించనుందని, దీని ద్వారా రైతుల భూములకు హద్దులు కల్పించే అవకాశం ఉందన్నారు. గతంలో ఉన్న చట్టానికి, ఇప్పటి చట్టానికి పోలికనే లేదని, రైతులకు ఎంతో మేలు కలిగించే భూ భారతి చట్టం నిజంగా రైతుల పాలిట చుట్టమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఆర్డిఓ,ఎమ్మార్వోలు,అధికారులు,నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఏక్స్ ప్లోజివ్ బాధిత కుటుంబాలను ఆదుకుంటాం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ లీగ్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంఘటన స్థలానికి చేరుకొని పేలుడు సంభవించిన స్థలాన్ని పరిశీలించారు.ఆ తర్వాత బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. సంఘటన జరగటం చాలా బాధాకరమన్నారు.ఇది కేవలం యాజమాన్యం నిర్లక్ష్యమని, కార్మికుల ప్రాణాలు గాలికి వదిలేసి ఎలాంటి భద్రత చర్యలు తీసుకోకుండా పనులు చేయించడం బాధాకరమన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందిచాలని డాక్టర్లతో మాట్లాడారు.మిగిలిన వ్యక్తుల మృత దేహాలు కూలిపోయిన గోడల కింద ఉండిపోవటం జరిగిందని,రేపు వాటిని తొలగించి,కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి బాధిత కుటుంబాలకు న్యాయం చేసేలా చూస్తామని అన్నారు. మరొక చోట ఇలాంటి సంఘటనలు జరకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎంజెపి ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**● ఎంజెపి పాఠశాల జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో విద్యార్థుల పై చదువుల కోసం ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశ సీటు పొందేందుకు దరఖాస్తులను కోరడం జరుగుతుందని , మహబూబాబాద్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే(ఎం జె పి)పాఠశాల జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశ అవకాశాలను వచ్చే నెల మే 12 వరకు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఇంటర్మీడియట్, డిగ్రీ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని ఇలాంటి మంచి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఐదు ఇంటర్మీడియట్ కాలేజీలు ఒక డిగ్రీ కాలేజీ లలో వివిధ గ్రూపులలో అడ్మిషన్లు, ఇతర ఒకేషనల్ కోర్సులు అడ్మిషన్స్ అందుబాటులో ఉన్నాయని జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత తెలిపారు. ఎం జె పి లో చదివిన విద్యార్థులు కేవలం ప్రిన్సిపాల్ కి ఒక అర్జీ పెట్టుకుంటే సరిపోతుందని, ఇతర పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు mjptbcwreis.telangana.gov.in లో అప్లికేషన్ పెట్టుకోవాల్సి ఉంటుందని వారు వివరించారు. ఈ అవకాశం మే 12 వరకు అవకాశం ఉందని, దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా కూడ దరఖాస్తు చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు.



# హార్ట్ స్ట్రోక్‌తో మరిపెడ ఏఎస్ఐ మృతి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** మంగళవారం ఉదయం 6 గంటలకు విధి నిర్వహణలో ఉన్న మరిపెడ ఏఎస్ఐ మూడ్ హనుమంతు నాయక్ (55) ఉదయం 6 గంటల సమయంలో సడెన్ గా హార్ట్ స్ట్రోక్ రావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. అంత్యక్రియలు వారి స్వగ్రామమైన మద్రిగూడెంలో నిర్వహించనున్నారు.

## పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదానం**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 29:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ మున్సిపాలిటీ 12వ వార్డు పెద్ద జానంపేట వివేకానంద కాలనీలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరం చైత్ర మాసం పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమ్మవారికి ముక్కుపుడక, బొట్టు, కండ్లు సమర్పించనున్నట్లు వివరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ వెంకట్రామిరెడ్డి, నాయకులు ప్రదీప్, రాఘమరెడ్డి, ముత్యాలు, యూత్ సభ్యులు, భక్తులు ఆర్ కైలాస్ నాథ్, ఆర్ ప్రసాద్, ఎస్ కుమార్, శ్రీశైలం విజయ్, భూషం నరేష్, తేజ, కాలనీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మలగారి సుదర్శన్, పి సంతోష్, ఎం రవి, సురేష్, పి సాయి, కృష్ణ, నరేందర్, నరేష్, యూత్ సభ్యులు జీవన్, చింటూ, సాయి, శ్రీకాంత్ హరీష్, మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ కార్డ పంపిని కార్యక్రమం




**తొలి అక్షరం/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29:** మహబూబాబాద్ మండలం రోటిబండతండా గ్రామపంచాయతీ లో ఇటీవల రాష్ట్ర పార్టీ నుండి పంపిన టిడిపి సభ్యత్వ కార్డులను కోండపల్లి రామచందర్‌రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్ పంపిణీ చెసారు.ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రెండు సంవత్సరాల వరకు 5 లక్షల ప్రమాద భీమా ఉంటుందని అన్నారు .పార్టీ సంస్థాగత నిర్మాణం లో బాగంగా త్వరగా గ్రామ కమిటీలు,మండల కమిటీలు పూర్తి చెయ్యాలని తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ కిషన్ ,యువత నాయకులు బోడ అనిల్, అజ్మీర నవీన్ వీరన్నస్వామి, రామెజి,వసీరియా. మల్సూర్ ,బద్రి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్29:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని కడ్తాల్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.

## ఘనంగా ముషీరాబాద్ స్పెషల్ ఆర్ఐ మహేష్ జన్మదిన శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 29:** ముషీరాబాద్ మండల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ స్పెషల్ ఆర్ఐ జన్మదిన వేడుకలను మంగళవారం కేక్ కట్ చేసి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ చందన, ఆర్ఐ జ్యోతి, రాము, ప్రణీత్, శివ, వీరేష్, ఫహద్ అల్ హాసన్, జమాలోద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు.